# చల్లా సుబ్రహ్మణ్యం

# కసి.కసి

''ఆకాశవాణి— వార్తలు చదువుతున్నది....''

'టప్'

విసురుగా రేడియో ఆఫ్ చేశాడు శ్రీకర్.

ఏవుంటాయ్ వార్తల్లో—పంజాబులో పాతికమంది హత్య—అసెంబ్లీలో ముష్టి యుద్ధం.

క్రికెట్‌లో ఇండియా పరాజయం...

బోర్— బోర్— బోర్.

విరాగ్గా గదిలో పచార్లు వేయసాగాడు.

అతనికా గదిలో మంచం, టేబుల్, కుర్చీలు — అన్ని వస్తువులూ విస్పారంగా కనిపించసాగాయి. వాతావరణం బరువుగా స్తబ్దుగా అనిపించసాగింది.

''కాఫీ తీసుకోండి.''

చేతిలో కప్పుతో నిలుచున్న భార్య రమణిని చూశాడు.

అదే ముఖం—

అదే నవ్వు—

అవే చేతులు— అదే కప్పు—

అతనికి పరమ విరాగ్గా అనిపించి విసురుగా కప్పు లాక్కున్నాడు. ఆ విసురుకు కప్పులో కాఫీ ఒలికి కిందపడింది.

రమణి విస్ఫారణమైన భర్త విసురుకు ఆశ్చర్యపోయి చూసింది.

''ఏమైంది?'' అడిగింది.

అతనామెను మింగేసేలా చూసి తల తిప్పుకుని కుర్చీలో కూలబడ్డాడు. భర్త మనస్తత్వం తెలిసిన రమణి వంట గదిలోకి వెళ్ళిపోయింది.

అతనికి తిక్కగా ఉంది.

కనీసం కాఫీ తాగటం లోనైనా వెరయిటీ చూపించాలి— కప్పులో కాఫీ సాసర్లో పోసుకుని తాగాడు—కాళీ కప్పు టీపాయ్ మీద— దాని మీద సాసర్ పెట్టి—

ఓ క్షణం దాన్ని చూశాడు.

రవ్వంత రిలీఫ్‌గా అనిపించింది— అవును— ఎప్పుడూ కప్పులో కాఫీ తాగే తానీరోజు సాసర్లో తాగి— కప్పు మీద సాసర్ పెట్టాడు సిగరెట్ వెలిగించుకున్నాడు.

మామూలుగా కాకుండా పిడికిలిలో సిగరెట్ బిగించి పీల్చసాగాడు— అలవాటు లేని కారణంగా—

పొగ గుండెల్లోకి పోయి దగ్గుతో ఉక్కిరిబిక్కిరయ్యాడు.

కసిగా సిగరెట్‌ను యాష్‌ట్రేలో పడేయబోయి—ఆ ప్రయత్నం మానుకుని గదిలో మూలకు విసిరాడు.

''స్నానానికి నీళ్ళు పెట్టాను—లేస్తారా?'' గుమ్మంలో నిలబడి అడుగుతున్న భార్యను చూశాడు.

''నీళ్ళు బాత్‌రూంలో కాదు— బయట తోటలో పెట్టు'' సీరియస్‌గా భర్తను చూసి నివ్వెరపోయి చూసింది—

''తోటలోనా? దేనికి?'' అడిగింది.

''పాపం మొక్కలకు బ్రతుకు అంతా చన్నీళ్ళేనా— అవీ ప్రాణులే కదా ఈరోజు వేడినీళ్ళు పోద్దామని'' కసిగా భార్యను చూస్తూ అన్నాడు.

రమణి లోపలికెళ్ళిపోయింది.

కోపంగా నవ్వుకున్నాడు శ్రీకర్.

గుంటూరు జిల్లా వాడైన తనకు— కృష్ణాజిల్లా మారుమూల పల్లెటూళ్ళో ఉన్న అమ్మాయిని తెచ్చి మూడు ముళ్ళు వేయించి ఇది నీ పెళ్ళాం ఏలుకో అంటే— వాజమ్మలా ఏలుకుంటున్నాడు... అసలు పెళ్ళంటే ఏమిటి?

పెళ్ళి వలన కలుగు ఉపయోగములేవిటి? నష్టములేవి? రేపు తన కన్నా అందమైన వాడు— డబ్బున్నవాడు పరిచయమైతే పెళ్ళాం అనబడే ఈ ఆడది వాడి మీద మరులు గొనదని గ్యారంటీ ఏమిటి? అలాంటప్పుడు ఎందుకట ఈ పెళ్ళిళ్ళు?

మరో సిగరెట్ వెలిగించి పిడికిలిలో బిగించబోయి మామూలుగా తాగసాగాడు.

తోటలో స్నానం ముగించుకుని—

గదిలో బట్టలు వేసుకుంటుండగా వినిపించిందతనికి

''ఆపేయ్''

పెద్దగా అరవాలనుకుని— అరవటానికి కూడా విరాకేసి అద్దం ముందు నిలబడి తల దువ్వుకోసాగాడు.

నాన్సెన్స్—

ఎప్పుడూ ఇలా పైకే ఎందుకు దువ్వుకోవాలి — వక్కగా ఎడమవేపు పాపిడి తీసిపక్కకు దువ్వితే—

అలా దువ్వుకుని— అద్దంలో చూసుకున్నాడు.

పరమ నికృష్టంగా— నీచాతి నీచంగా కనిపించింది తన ప్రతిబింబం. కోపంగా రెండు చేతుల్తో తలంతా చెరిపేసుకుని— అప్పుడు చూసుకున్నాడు.

చాలా అందగా కనిపించింది.

తృప్తిగా మరోసారి అద్దంలో చూసుకుని వెనక్కు తిరిగాడు. గుమ్మంలో నిలబడి తననే భయంగా ఆశ్చర్యంగా చూస్తున్న భార్యను చూసి కసిగా నవ్వి అన్నాడు—

''ఎలా ఉంది హెయిర్ స్టైల్?''

''బా...బా...గుంది'' భయంగా అంది.

విసురుగా తన గదిలో కొచ్చి కుర్చీలో కూర్చుని— రెండు కాళ్ళు టీపాయ్ మీద పెట్టి— కాళ్ళూపుతూ సీలింగ్ ఫ్యాన్ చూడసాగాడు.

''నిను చూడక నేనుండలేను. ఈ జన్మలో —మరి ఆ జన్మలో— ఇక ఏ జన్మకైనా...'' రేడియోలో పాటవింటూ—

విరాగ్గా కాళ్ళుతీసి నేలమీద పెట్టి— టీపాయ్ ను తన్నాడు— అది ఎగిరి వెళ్ళి గోడకు తగిలింది. టీపాయ్ మీదున్న పేపర్ వెయిట్ పేపర్—

ఫ్లవర్ వాజు నేలమీద తలోమూల పడిపోయాయి

పెళ్ళయిన ఆర్నెల్లకే మొఖం మొత్తుతుంటే — వాడేవడో పిచ్చి సన్నాసెదవ— ఏ జన్మకైనా చూడకుండా ఉండలేడట— ఉరి తీయాలి ఇలాంటి వెధవల్ని—

నిను చూడక నేనుండలేను...''

అమ్మాయి గొంతు వినిపించింది.

అలాగా తల్లీ— చూడకుండా ఉండలేవా— రేపు మీ ఇద్దరి పెళ్ళయి నాలుగేళ్ళు గడిపి—

అప్పుడు ఇలాగే విరహంలో పాడుకోండీ పాట—

ఛాలెంజ్— సవాల్—

బస్తీమే సవాల్— ఛస్తేపాడుకోలేరు.

అతని పెద్దగా నవ్వాలనిపించింది. సినిమాలో విలన్లా వికటాట్టహాసం వేయాలనిపించింది. కానీ ఇప్పటికే తన చర్యలకి బెదిరిపోతున్న భార్య గుండాగిపోతుంది.

''టిఫిన్ వేస్తారా?''

భయంగా తననే చూస్తూ అంటున్న భార్యను చూసి—


''ఏ టిఫిన్— స్టీలా? ఇత్తడా? జర్మన్ సిల్వరా?'' అన్నాడు

ఆమె ఓ క్షణం దిమ్మెపోయి

''ఇడ్లీలు వేశాను...'' అంది.

''ఇడ్లీలు తింటావా దొంగవెధవా— అని అడగొచ్చుగా. టిఫిన్ వేస్తారా అంటూ సన్నాయి నొక్కులు ఎందుకు?'' కోపంగా అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. తల దించుకుంది.



"ఇడ్లీలోకి ఏం వేశావ్?" కాళ్ళూపుతూ అడిగాడు.

"కొబ్బరి పచ్చడి— సాంబారు— కారప్పొడి."

"భోజనంలోకి ఏం వేశావ్?"

"మటన్ ఫ్రై వేశాను."

"వెల్. అయితే ఇడ్లీలోకి మటన్ ఫ్రై వేసి తీసుకురా భోజనం కొబ్బరిపచ్చడి,సాంబారు, కారప్పొడితో చేస్తాను."

కాళ్ళ వేగం పెంచి అన్నాడు.

ఆమె అతన్ని చూస్తూ తలూపి వెళ్ళిపోయింది.

టిఫిన్ ముగించి—

బయట కెళ్ళటానికి చెప్పులు వేసుకుంటుండగా అడిగింది రమణి—

"ఎ... ఎక్కడి కెళ్తున్నారు?"

"ఇరాక్ వెళ్ళొస్తాను. ఆ సద్దామ్ హుస్సేన్ గొడవేమిటో— బుష్ వ్యవహారమేమిటో తేల్చుకు వస్తాను."

కసి— కసి— కసి—

కసిగా చూస్తూ అన్నాడు.

ఆమె కళ్ళలో తిరుగుతున్న నీటిని చూస్తుంటే అతనికి గొప్ప రిలీఫ్‌గా ఉంది.

రోడ్ మీద నడుస్తున్నాడు శ్రీకర్.

అసలీ మనుషులంతా ఎందుకలా కొంపలంటుకుపోతున్నట్టు కంగారుగా పరుగెత్తుతుంటారు?

ఆ కారెందుకంత స్పీడ్‌గా పోతోంది? ఆ బైక్ మీద వాడెందుకు అంత వేగంగా ఓవర్ టేక్ చేస్తున్నాడు.

ఆ బస్ వెంట వాడు ఎందుకలా వేగంగా పరుగెత్తుతున్నాడు?

ఆ ఎర్ర చీరావిడ ఆ నల్ల ప్యాంటు వాడివేపు ఎందుకలా దొంగచూపులు చూస్తోంది?

ఆ టిషర్ట్ వాడు మడీదార్‌ను ఎందుకలా మింగేసేలా చూస్తున్నాడు?

బిచ్చగాడెందుకు అడుక్కుంటున్నాడు?

ఆ పాపెందుకలా ముస్తైత్తుకుంటుంది?

నడుం వంగిపోయిన ఆ డెబ్బైఏళ్ళ ముసల్ది— ఎక్కడి కెళ్ళాలని అలా కర్రపట్టుకుని వేగంగా నడుస్తోంది?

ఆ పాడె మీద శవం లేచికూర్చుని మోసే వాణ్ణి సిగరెట్ అడిగితే?

గోడమీద సినిమా వాల్‌పోస్టర్లో హీరోయిన్ ఎందుకలా ముప్పాతిక నగ్నంగా నిల్చుంది?

రేపు నీకు పెళ్ళయి నీ మొగుడు నీ బొమ్మ చూస్తే ఎలాగే తల్లీ?

ఏమీ కాదు—



## రేప్ చేయలేదట!

రవిచంద్రన్ తనను, తన తల్లిని ఎదురుగా రేప్ చేశాడని తనెప్పుడూ అనలేదని అంటోంది ఫర్హీన్. తాను ఆ మాట అన్నట్లు పత్రికల్లో రాసిన జర్నలిస్టు తనకు క్షమాపణ చెప్పుకున్నాడని, అయితే రవిచంద్రన్ తన తల్లిని కొట్టబోయాడని మాత్రం చెబుతోందామె.

ఎందు వలన?

ఆమె శరీరం అంతా వాడికి కరెన్సీ నోట్లు కనిపిస్తాయి గనుక—

అయితే—

ఒంటి మీద నూలుపోగు లేకుండా రోడ్ మీద నిర్లిప్తంగా వెళ్తున్న ఆ పిచ్చిదాని శరీరం మీద ఏం కనిపిస్తున్నాయి మిత్రమా?

ఈగలు మురికి దుమ్ము ధూళీ—

అవన్నీ దేనికి సింబలైజేషన్ మిత్రమా?

ఈ దేశానికి— సమాజానికి మనుషులకు— మనసులకు.

నీ పిండాకూడు— నక్సలైట్‌వా?

కాదు— టార్చిలైట్‌ను.

కుడి చేతిలో టార్చిలైట్‌ను చూస్తున్నాడు శ్రీకర్.

అవును ఇది రాత్రి కాదు కదా— ఇదెందుకు తెచ్చాడు తను?

ఓహో—

అంటే రాత్రి వరకూ ఇంటికి రాకూడదనే ఐడియా తన మనస్సు అట్టడుగు పొరల మధ్య ఎక్కడో— కేంద్రీకృతమైందన్నమాట.

స్టూపిడ్.

అసలు మనస్సుకు పొరలుంటాయా? ఉంటే అట్టడుగు పొరేవిటి? పై అడుగు పొరేవిటి?

లాభం లేదు రచయితలు దేశాన్ని నాశనం చేస్తున్నారు.

ఆవిడెందుకు తన వేపు అదోలా చూస్తూ వెళ్తోంది? కొంపతీసి ప్యాంట్ జిప్ పెట్టుకోవటం మర్చిపోయానా? లేదే— బెల్ట్ ఊడి అసహ్యంగా వేలాడుతోందా?

లేదే— బెల్ట్ బటన్స్ ఊడిపోయాయా?

లేదే— షేవ్ చేసుకోబోయి గుండు గీసుకున్నానా?

లేదే— చెప్పులు కుడి ఎడమలకు మారాయా?

కాదే—

మరయితే'అదోలా'ఎందుకు చూసింది?

వెనక్కు తిరిగి చూశాడు శ్రీకర్.

సరిగ్గా అప్పుడే ఆమె కూడా వెనక్కు తిరిగి చూసింది— వెళ్ళి అడిగితే?

"మేమ్— మీరెందుకలా నా వేపు అదోలా చూశారు?"

ఏదోలా ఎలా చూడాలో తెలీక"

యస్! తెలుసు కోవాలన్న జిజ్ఞాస ఉంటే మనిషి దొంగన్నా అవుతాడు వేదాంతన్నా అవుతాడు— అంచేత ఆమె ఎందుకలా చూసిందో అడగాలన్న ప్రయత్నం విరమించుకుని— సిగరెట్ వెలిగించుకున్నాడు చేతిలో టార్చిలైట్ కిందపడి పగిలిపోయింది.

"పగిలి పోయిందా?" యాభై ఏళ్ళ వృద్ధుడు జాలిగా అడిగాడు.

"అబ్బే లేదండీ— విక్షేపంలా ఉంది" కసిగా అన్నాడు.

"అదేవిటి పెంకులు కనిపిస్తుంటే" ఆశ్చర్యంగా అన్నాడు వృద్ధుడు.

"ఇవా— ఇవి ఇందాక కుండ తీసుకెళ్తుంటే పగిలిపోయింది.— ఆ పెంకులు దీనివి కావు" అన్నాడు.

వృద్ధుడు ఆశ్చర్యంగా చూసి వెళ్ళిపోయాడు.

కసిగా నవ్వుకున్నాడు శ్రీకర్.

పగిల్తే వీడికెందుకు? కొనిస్తాడా? లేక రిపేర్ చేసిస్తాడా? ఎదుటి వాడి జీవితంలోకి చాలా సులువుగా ప్రవేశించాలని చూస్తారు వీళ్ళంతా.

అతనికి విపరీతమైన కసిగా ఉంది.

చేతిలో టార్చిలైట్‌ను సైడ్ కాలవలోకి విసిరి అనుకున్నాడు.

"ఈరాత్రి క్కూడా ఇంటికెళ్ళను— రేపు తెల్లారాక వెళ్తాను"

* * * * *

"రోడ్ మీద నన్ను చూసి కూడా గుర్తుపట్టలేదు డాక్టర్— ఏం చేయమంటారో చెప్పండి."

ఏడుస్తూ అంటున్న రమణిని చూసి ఓదార్పుగా భుజం తట్టి అన్నాడు డాక్టర్.

"కంగారు పడకమ్మా— తగ్గిపోతుంది— ఇంకా ప్రథమిక దశలోనే ఉంది— డోంట్ వర్రీ!!"